https://vijayamdaily.com
విజయం
పేజీలు : 6
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం/డిసెంబర్/14/2022
https://vijayamdaily.com

# పాలేరు నుంచి షర్మిళ పోటీ..?



2లో..

- రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం..?
- అందుకు సిద్ధమైన షర్మిళ, వైఎస్ఆర్ టీపీ నాయకులు
- స్వంత నివాసం ఏర్పాటు
- ఈనెల 16న భూమిపూజ చేయనున్న షర్మిళ
- ఆసక్తిగా మారనున్న పాలేరు రాజకీయాలు



*మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గం పై గురిపెట్టారు..ఆమె పాలేరు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకునే పనిలో నిమగ్నమైయ్యారు. అందుకు గాను స్వంత నివాస ఇంటిని ఏర్పాటు చేసుకునే పనిలో పడ్డారు. అందుకు గాను త్వరలోనే నివాస గృహ నిర్మాణానికి భూమి పూజ చేసేందుకు సిద్ధమైయ్యారు.*

(కూసుమంచి-విజయంన్యూస్)

## జాబ్ మేళాల ప్రణాళిక ఏమిటీ?

కేంద్రాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించిన బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం, డిసెంబర్ 13(విజయం న్యూస్)**

దేశ వ్యాప్తంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన జాబ్ మేళాల పని తీరేలా ఉందని, ఇందుకు సంబంధించి కేంద్రం వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటో తెలియజేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని మంగళవారం లిఖితపూర్వకంగా అడిగారు. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, ఏమైనా ప్రణాళిక రూపొందించారా? అని ప్రశ్నించారు. జాబ్ మేళాలు నిరుద్యోగులకు

మిగతా 2లో..

## నిఘా నీడలో.. దేహధారుడ్య పరీక్షలు

- ప్రశాంతంగా కొనసాగుతున్న పోలీస్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ
- ఐదవరోజు హజరైన1098 మహిళ అభ్యర్థులు
- తుది పరీక్షలకు అర్హత సాధించిన 700 అభ్యర్థులు.

2



## వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లో నైపుణ్యాన్ని పెంచుతాయి

-రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో మంత్రి పువ్వాడ

(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)

బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర సర్కారు కృషి చేస్తున్నదని, తద్వారా విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదునుపెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహం అందిస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రం ప్రకాశ్ నగర్ లోని సెయింట్ జోసెఫ్ పాఠశాల వేదికగా జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

మిగతా 2లో..



# పాలేరు నుంచి షర్మిల పోటీ..?



**(కూసుమంచి-విజయంన్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గం పై గురిపెట్టారు..ఆమె పాలేరు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకునే పనిలో నిమగ్నమైయ్యారు. అందుకు గాను స్వంత నివాస ఇంటిని ఏర్పాటు చేసుకునే పనిలో పడ్డారు. అందుకు గాను త్వరలోనే నివాస గ్రుహ నిర్మాణానికి భూమి పూజ చేసేందుకు సిద్దమైయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిళ తన తండ్రి చనిపోయిన తరువాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జైలుకు వెళ్లిన తరువాత వైసీపీ పార్టీ బాధ్యతలను భుజాన వేసుకుని పాదయాత్ర చేస్తూ ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి పార్టీని ముందుకు తీసుకెళ్లారు. జగన్ మోహన్ రెడ్డి సీఎం అయ్యేందుకు అమె తన చాయశక్తుల పనిచేశారు. ప్రభుత్వం వచ్చిన తరువాత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రి పదవి ఖాయమని అందరు భావించారు. ఏం జరిగిందేమో కానీ సీఎం జగన్ షర్మిళను పట్టించుకోను కూడా పట్టించుకోలేదు. దీంతో ఆమె తన తండ్రి ప్రాతినిధ్యం వహించిన హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా నూతన పార్టీని ఏర్పాటు చేయాలని షర్మిళ నిర్ణయించారు. ఈ మేరకు గత ఏడాదిన్నర క్రితం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వేదికగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ను ప్రకటించి, అవిష్కరించారు. నూతన పార్టీని ఏర్పాటు చేసిన ఆమె హైదరాబాద్ లోటస్ పాండ్ రాష్ట్ర కార్యాలయంను ఏర్పాటు చేసుకుని, అక్కడ పార్టీ జెండాను అవిష్కరించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. మొదటిలో ఆ పార్టీకి అద్భుతమైన స్పందన వచ్చినప్పటికి ఆ తరువాత కొంత నాయకత్వ బలం తగ్గింది. దీంతో షర్మిళ పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి పాదయాత్రకు శ్రీకారం చుట్టింది. అన్ని జిల్లాలో పర్యటిస్తున్న షర్మిళ ఉన్నట్లుండి ఖమ్మం జిల్లాలో అశ్చర్యకరమైన ప్రకటన చేసింది.

**'పాలేరు'లో పోటీకి సై అన్న షర్మిళ**

ఖమ్మం జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గంలో అనూహ్య స్పందన లభించింది. అడుగడుగున నిరాజనాలు పలుకుతున్న జనంను చూసి షర్మిళ మంత్రముగ్దురాలైంది. దీంతో ఒక గ్రామంలో పాలేరు నుంచి పోటీ చేయాలని ఓ కార్యకర్త అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన షర్మిళ తన అభిమానుల్లో నూతన ఉత్తేజాన్ని తీసుకొచ్చింది. పాలేరు నియోజకవర్గం నుంచి కచ్చితంగా పోటీ చేస్తానని ప్రకటించారు. దీంతో పాలేరు నియోజకవర్గ పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లైంది.. కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేశారు. అయితే కొందరిలో అనుమానం కూడా ఉండేది. ఆమె పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తారా..? ఇదంతా ఉత్తిదే అనే ప్రచారం జరిగింది. ఈ సమాచారం ఆమె వద్దకు చేరిందేమో..? కానీ ఆమె ఆ ప్రచారానికి చెక్ పెట్టేందుకు యోచన చేశారు. అంతే కాకుండా స్థానికంగా ఉండాలని, తద్వారానే ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే అవకాశం ఉంటుందని ఆమె భావించింది. దీంతో కూసుమంచి మండల కేంద్రంగా ఇంటిని లేదా ఖాళీ స్థలాన్ని పరిశీలించాలని షర్మిళ పార్టీ నాయకులకు సూచించారు. దీంతో షర్మిళ ఆదేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్కినేని సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వైవీడీ రెడ్డి భవన నిర్మాణం కోసం కావాల్సిన స్థలాన్ని కొనుగోలు చేసేందుకు చాలా ఖాళీ స్థలాలను పరిశీలించారు. చివరి ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి సమీపంలో ఓ ఖాళీ స్థలాన్ని ఆమె కొనుగోలు చేశారు.

**ఈనెల 16న నూతన ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన**

వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు గాను ఇక్కడే ఉండి స్థానికంగా నివాసం ఉంటూ రాజకీయం చేయాలని భావించిన వైఎస్ షర్మిళ నూతన స్థలాన్ని కొనుగోలు చేశారు. అందులో భాగంగానే ఈ నెల 16న భవన నిర్మాణానికి భూమి పూజ చేయాలని వైఎస్ఆర్ టీపీ నాయకులు నిర్ణయించారు. కాగా ఈ భూమి పూజ కార్యక్రమానికి వైఎస్ఆర్ టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిళ చేతుల మీదగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ టీపీ పార్టీ నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్, పాలేరు నియోజకవర్గ పార్టీ నాయకులు పిలుపునిస్తున్నారు.

**రాజకీయం రసవత్తరంగా మారే అవకాశం ఉందా..?**

పాలేరు నియోజకవర్గంలో వైఎస్ షర్మిళ పోటీ చేసే పరిస్థితి వస్తే తెలంగాణ రాష్ట్రంలోనే సంచలనంగా మారే నియోజకవర్గం పాలేరు అయ్యే అవకాశం ఉంది. అంతే కాకుండా అత్యంత కాస్ట్ ఎన్నిక కూడా పాలేరు నియోజకవర్గంలో జరిగే అవకాశం ఉంది.. ఒక వైపు ప్రస్తుత ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, మాజీ మంత్రి, అభివద్ది ప్రధాత తుమ్మల నాగేశ్వరరావు టీఆర్ఎస్ టిక్కెట్ కావాలని పోటీ పడే అవకాశం ఉన్నట్లుగా కనిపిస్తుండగా, మరో వైపు వైఎస్ షర్మిళ వైఎస్ఆర్ టీపీ పార్టీ నుంచి పోటీ చేసే అవకాశం ఉండటంతో అసక్తిగా మారే అవకాశం ఉంది. మొత్తానికి షర్మిళ పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నాని చెప్పినప్పుడే కొందరు నాయకుల పీటలు కదిలినట్లు తెలుస్తోంది. చూద్దాం రాబోయే రోజుల్లో ఎలాంటి పరిస్థితి ఉంటుందో..?

# జాబ్ మేళాల ప్రణాళిక ఏమిటీ?

(మొదటిపేజీ తరువాయి)

ఏ మేరకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. జాబ్ మేళాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్ తో నహా జిల్లాల వారీగా సమగ్ర సమాచారాన్ని తెలియజేయాలని ఎంపీ నామ కేంద్రాన్ని కోరారు. జాబ్ మేళాల ద్వారా ఏ ఏ డిపార్టెంట్ల ద్వారా ఏ మేరకు ఉద్యోగాలు కల్పించారో తెలియజేయాలన్నారు. గత అయిదేళ్లలో నిర్వహించిన జాబ్ మేళాల వివరాలు తెలియజేయాలన్నారు. వర్చువల్ జాబ్ మేళాల నిర్వహణకు సంబంధించి గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల విషయంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో తెలపాలన్నారు. కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖా మంత్రి రామేశ్వర్ తెలి సమాధానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, వివిధ శాఖల ద్వారా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేరీర్ కౌన్సిలింగ్ ఒకేషనల్ గైడెన్స్, స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కెరీర్ సేవలు అందించేందుకు మోడల్ కెరీర్ సెంటర్లు ఏర్పాటు చేశామని సమాధానం చెప్పారు. దేశ వ్యాప్తంగా కొత్తగా 370 మోడల్ కెరీర్ సెంటర్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని చెప్పారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లో

# నైపుణ్యాన్ని పెంచుతాయి



(మొదటిపేజీ తరువాయి)

అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శన వేదికగా నిలుస్తాయని అన్నారు. చిన్న పిల్లలు అయినా గొప్ప ఆలోచనలతో తమ ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రదర్శనలలో పాల్గొన్నారని వారందరినీ ప్రశంసించారు. ఆవిష్కరణలు అనేవి ప్రజల సమస్యలు, అవసరాలు తీర్చేవిగా ఉండాలని అప్పుడే ప్రజలకు ఉపయోగ పడటమే కాకుండా అవిష్కరణలకు గుర్తింపు వస్తుందన్నారు. విద్యార్థుల తమ ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ప్రజల సమస్యల పరిష్కారానికి సులువైన యాంత్రిక పరికరాలు ఉపయోగపడే విధంగా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను సాంకేతిక పరిజ్ఞానంతో సులువుగా పరిష్కరించే విధంగా నూతన ఆవిష్కరణలు అవిష్కరిస్తే తగిన గుర్తింపు పొందుతారని తెలియజేశారు. పాఠ్యాంశంలోని అంశాలే కాకుండా కొత్త అంశాలతో ప్రయోగాలను ప్రదర్శించేందుకు వారికి కొత్త ఆలోచనలకు నాంది అన్నారు.. విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో భవిష్యత్‌లో కొత్తదనంతో ప్రయోగాలను ప్రదర్శించడానికి విద్యార్థులు ఆసక్తి చూపించదానికి మంచి వేదిక అన్నారు.ఇలాంటి ప్రదర్శనలకు విద్యార్థులను ఉపాధ్యాయులు తగిన ప్రోత్సహం అందించాలని, సైన్స్, గణితం విషయాలకు సంబంధించిన ప్రయోగాలతో వారికి కావాల్సిన సలహాలు అందిస్తే వారి నైపుణ్యాన్ని మరింత పదును పెట్టే మంచి ఆలోచనలకు పునాదులు వేస్తారని అన్నారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన సుమారు 478 ప్రదర్శనలు
వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించారు. విజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని అద్భుత ఆవిష్కరణలు చేసిన చిన్నారులందరికీ అభినందనలు తెలిపారు. 50వ జవహర్‌లాల్ నెహ్రూ రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శన-2022ను జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ సైన్స్, మ్యాథ్స్ ఎన్విరాల్‌మెంట్ ఎగ్జిబిషన్ ఈ సారి నుంచి రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనగా రూపాంతరం చెందిందని గుర్తు చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ విజయ్, డీఈవో, ఎంఈవో లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నిఘా నీడలో.. దేహధారుడ్య పరీక్షలు





**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

పోలీస్ ఉద్యోగాల ఎంపిక పక్రియలో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న దేహధారుడ్య పరీక్షలు నిఘా నీడలో ప్రశాంతంగా కొనసాగుతుందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు.రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ డివైస్ , సెన్సార్, సీసీ కెమెరాల రికార్డులు వంటి అధునిక సంకేతిక పద్ధతులలో జరుగుతున్న శారీరక ధారుడ్య పరీక్షలు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదవరోజు 1098 మహిళ అభ్యర్థులు హజరైయ్యారని,అందులో తుది పరీక్షలకు 700 మంది మహిళ అభ్యర్థులు అర్హత సాధించారని తెలిపారు. ఈరోజు 1295 అభ్యర్థులు హాజరు కావల్సివుండగా 1098 హజరైయ్యారు. హజరైన మహిళ అభ్యర్థులకు చెందిన డాక్యుమెంట్స్ పరిశీలించి, బయోమెట్రిక్ , రిస్ట్ బ్యాండ్ , ఆర్ ఎఫ్ ఐ డీ జాకెట్ ధరింప చేశారు. అనంతరం 800 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. పరుగులో అర్హత సాధించిన అభ్యర్థులు తదుపరి



ఎత్తు, లాంగ్ జంప్, షార్ట్ పూట్ పాల్గొన్నారు.పరేడ్ గ్రౌండ్స్ లో వైద్యులతో కూడిన మెడికల్ బృందం, అంబులెన్స్ అందుబాటులో వుంచారు.

# ఆపద ఒడిలో బాల్యం..





**శిథిలావస్థలో అంగన్వాడి కేంద్రం.**
**గోడల మధ్యలో నుండి పుట్టుకొస్తున్న చెట్లు.**
**ఇసుక మేటలతో గచ్చు మాయం.**
**పందికొక్కులు, పాములు బెడదతో చెట్టు క్రిందనే అంతా..**
**అధికారుల పర్యవేక్షణ లోపం.**



**ఆడుతూ పాడుతూ ఆనందంగా సాగిపోవాల్సిన బాల్యం ఆపద ఒడిలో నిత్యం భయం భయంగా గడుస్తుంది. అంగన్ వాడి భవనం మొత్తం జల్లడ పట్టిన అడుగు గచ్చు కూడా కనిపించకపోవడం విశేషం. సన్ సైడ్ విరిగి వేలాడుతుంది. అక్కడక్కడ స్లాబ్ కు ఇనుప తీగలు దర్శనమిస్తున్నాయి. ప్రమాదాలకు పెద్దమ్మగా మారిన అంగన్వాడి కేంద్రానికి మాత్రం మరో నూతన భవనం మంజూరు కావడం గానీ, అధికారుల పర్యవేక్షణ గానీ పూర్తిగా లోపించింది. ఊహించని ప్రమాదం సంభవిస్తే తప్ప అధికారుల్లో చలనం రాదని గ్రామస్తుల పెదవి విరుపు.**

**నూగురు వెంకటాపురం,డిసెంబర్ 13(విజయం న్యూస్):-**
రెండు దశాబ్దాలు గడవక మునుపే నిర్మించిన అంగన్వాడి కేంద్రం శిథిలావస్థకు చేరింది. నాణ్యత ప్రమాణాలు లోపించిన అంగన్వాడీ కేంద్రం ప్రమాదాలకు పుట్టినిల్లుగా మారింది. వివరాల్లోకి వెళితే... వెంకటాపురం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కమ్మరిగూడెం గ్రామంలో అంగన్వాడి భవనం అస్తవ్యస్తంగా తయారయింది. గోడలు బీటలు భారీ అందులోనుండి పెద్ద పెద్ద చెట్లు పుట్టుకొస్తున్నాయి. వాటి వేర్లు గోడల వెంట వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. పిల్లల బోధనకు వినియోగించే పరికరాలు, భోజనానికి ఉపయోగించే వస్తు సామాగ్రిని భద్రపరుచు గది పంది కొక్కుల రహస్య మార్గాలతో పాములకు అడ్డాగా స్థిరపడింది. పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పే గది మాత్రం గోదావరి వరదలకు ఇసుక మేటలు పోసినట్లుగా రూపం దాల్చింది. సామాగ్రిని నిలువ చేయడానికి స్థలం లేక, బెంచీలపై బియ్యం, కోడిగుడ్లను ఉంచుతూ ఆయా కాలాన్ని నెట్టకొస్తున్నారు.గిరిజన గ్రామం కావడంతో ఎంతటి ప్రమాదం సంభవించిన అడిగే నాధుడు ఉండడన్న ధీమానో, గిరిజనులపై చిన్నచూపో అర్థం కాకుండా అధికారులు,పాలకులు వ్యవహరిస్తున్నారంటూ గ్రామస్తులు వాపోతున్నారు.పిల్లల తల్లిదండ్రులు:బ్రతికుంటే బస్టాండ్ లో బఠానీలు అమ్ముకొని బ్రతకవచ్చు. చూస్తూ చూస్తూ తమ పిల్లల్ని ప్రమాదంలోకి నెట్టివేయలేమంటూ తేల్చి చెబుతున్నారు. పిల్లలు బడికి పంపిస్తే తిరిగి వచ్చేంతవరకు మనసులో చింత ఉంటుందన్నారు. కొందరైతే పంపించేది లేదని తేల్చి చెబుతున్నారు. ప్రభుత్వం చూపించే సవతి తల్లి ప్రేమ బోధన వద్దు.. భోజనం వద్దు అంటూ కొందరు వాదనకు దిగుతున్నారు. ఏదేమైనప్పటికీ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి పరిస్థితులు సంభవించాయి.ఉపాధ్యాయురాలు రమణ:భవనమంతటా గచ్చు మాయమై దుబ్బ మిగిలింది. స్లాబ్ కు పెచ్చులు ఊడి పిల్లల మీద పడతాయన్న భయంతో రోజంతా చెట్టు కిందనే భోజనం, బోధన చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నోసార్లు పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ప్రయోజనం శూన్యం గానే ఉంది. భవనంలో బోధన చెప్పాలంటే కత్తి మీద సాము వలె మారింది. ప్రాణాలతో చెలగాటం ఆడే పరిస్థితి నెలకొంటుంది. ఈ మధ్యకాలంలో కూడా పలుమార్లు ప్రజాప్రతినిధుల వద్ద గోడును వినిపించిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. పిల్లల తల్లిదండ్రులు అయిష్టంతోనే , మొహమాటానికి బడికి పంపుతున్నారని, వారు అడిగే ప్రశ్నలకు తలదించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన చెందారు. అంగన్వాడి కేంద్రం పరిధిలో మూడు నెలలు గర్భవతులు 3, బాలింతలు 3, 7నెలలు నుండి 2సం"ల పిల్లలు 18 మంది, 3నుండి 6 సం"ల పిల్లలు 16 మంది ఉన్నారు.ఇకనైనా పై అధికారులు నిర్లక్ష్యం వదలి నూతన భవనానికి శ్రీకారం చుట్టాలని పత్రిక ముఖంగా కోరారు.

# పాలేరు నియోజకవర్గంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**(కూసుమంచి-విజయంన్యూస్)**



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు, చింతపల్లి ప్రాంతాల్లో జరిగిన శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూసుమంచి మండలంలోని ధర్మతండా, కూసుమంచి, జుజులరావుపేట, జక్కెపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఖమ్మం నగర కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, ఖమ్మం రూరల్ మండల నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సూతగాని ఉపేందర్, గునిగండి రమేష్, తుమ్మల సురేష్, యువనేత గోపి, కొప్పుల చంద్రశేఖర్, మద్ది మల్లారెడ్డి, కూసుమంచి మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ముదిరెడ్డి కేశవరెడ్డి, బారి వీరభద్రం, మైపాల్, కొత్తా పుల్లారెడ్డి, అభిరామ్, సర్పంచ్ జర్పుల బిక్షం, కొత్తా జీవన్ రెడ్డి , కందాల రవి, పాపిరెడ్డి, లక్ష్మారెడ్డి, భూక్యా వెంకన్న, ఉప్పయ్య, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, పండిట్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదానికి గురైన విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన...ఉపాధ్యాయులు



**కల్లూరు డిసెంబర్ 13 (విజయం న్యూస్)**
కల్లూరు ఎన్.ఎస్.పి ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న శివకుమార్ అనే విద్యార్థికి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎడమకాలు తోడవరకు తొలగించటం జరి గింది.నిరుపేద కుటుంబానికి చెందిన ఈ విద్యార్థి తల్లిదండ్రుల పరిస్థితి తెలుసుకున్న తల్లాడకు చెందిన ఎంఈఓ దామోదరప్రసాద్, దారా విష్ణుమోహన రావు,దగ్గుల నారాయణ రెడ్డి,రేగళ్ళ పుల్లారెడ్డి,జువ్వాజి నరసింహారావు,నంబూరి నారాయణరావు,నంబూరి మోహన్ రావు,కర్నాటి లక్ష్మారెడ్డి వీరంతా కలిసి సంయుక్తంగా విద్యార్థి తల్లిదండ్రులకు రూ.30,000/- (ముప్పై వేలు రుపైలును) ఆర్థిక సహాయంగాను,బలవర్ధకమైన పండ్లను అందించటం జరిగింది.కార్యక్రమంలో ఉపా ధ్యాయులు బీరవెల్లి శ్రీనివాసరావు,బోబోలు శ్రీనివాసరావు,కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యవతి రాథోడ్ ను కలిసిన మల్లి బాబు యాదవ్



**కామేపల్లి డిసెంబర్ 13 ( విజయం న్యూస్)**
కామేపల్లి మండలంలోని కెసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన నూతన పంచాయతీ లకు భవన నిర్మాణాలు, ఐసిడిఎస్ సమగ్ర భవనాలు, అంతర్గత రోడ్లు బీటీ రోడ్లు,తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు విషయంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ను మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ సమగ్ర అభివృద్ధి పథకం ద్వారా నిధులు మంజూరు చేయుటకు హామీ ఇచ్చారని, టిఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం గురించి చర్చించడం జరిగిందని, కెసిఆర్ నాయకత్వంలో వర్గాలకతీతంగా మనమంతా కలిసికట్టుగా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించినట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మూల మధుకర్ రెడ్డి, కేలోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శునకం అడ్డు రావడంతో బైక్ పై నుండి పడి మహిళ కు తీవ్ర గాయాలు..లి



**తాడ్వాయి డిసెంబర్ 13 (విజయం న్యూస్ ):-**
ములుగు జిల్లా , తాడ్వాయి మండలం లోని తాడ్వాయి మేడారం గ్రామాల మంగళ వారం రోడ్డు ప్రమాదం చోటచేసుకుంది.స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా గొల్లపల్లి గ్రామానికి చెందిన పితెం పల్లవి ద్విచక్ర వాహనం మేడారం నుండి తాడ్వాయి వైపు వెళ్తుండగా శు నకం అడ్డు రావడం తో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడి పోయారు. ఈ ప్రమాదం లో పల్లవికి స్వల్పంగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సహాయం తో 108 అంబులెన్స్ కు సమాచారం అందించి అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం కొరకు తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించారు , అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం కొరకు ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# పేదలకు కేజీ టూ పీజీ ఉచిత విద్య

## అందరికి ఒకే రకమైన విద్యనందించేందుకే రెసిడెన్సియల్ స్కూల్స్ ఏర్పాటు
## బీసీ సంక్షేమ మహిళ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్





**ఖమ్మం(రఘునాథపాలెం), డిసెంబర్ 13(విజయంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతష్టాత్మకంగా పేదలకు కేజీ టు పిజి ఉచిత విద్యలో భాగంగా రఘునాథపాలెం మండల కేంద్రంలోని ఎస్ఎన్ మూర్తి పాలిటెక్నిక్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి సంక్షేమ మహిళ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రయివేటు విద్యకు దీటుగా గురుకులాల ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఒకే ప్రాంగణంలో ఇంత మంది విద్యార్థులు తమ చదువు కొనసాగిస్తున్నారని, ప్రభుత్వ కేజీ టు పీజీ కళ సాకారమవుతున్నదని మంత్రి తెలిపారు. చదువుతో మంచి భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, అన్ని విధాలుగా విద్యాసంస్థలను బలోపేతం చేస్తుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, పిల్లలు డ్రాప్ అవుట్ కావద్దని ప్రభుత్వం గురుకులాలును ఏర్పాటు చేస్తుందని అన్నారు. జిల్లాలో 2014 లో ఒక గురుకులం ఉండగా, నేడు ఒక్క బిసి సంక్షేమం లోనే 25 గురుకులాలును ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వందల గురుకులాలు ప్రారంభించి, కార్పొరేట్ విద్యకు దీటుగా విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఒకే క్యాంపస్ లో కేజీ నుండి పీజీ దాకా విద్య అనే విజన్ కు దిశగా వెళ్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి విద్య కార్యరూపం దాల్చిందన్నారు. ప్రతి మండలంలో గురుకులాలు ఉన్నట్లు, గురుకులాలు ఇంటర్ కు అప్ గ్రేడ్ అయ్యాయన్నారు. పిల్లలు డ్రాప్ అవుట్ కాకుండా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గోపాలపురం వద్ద రేషన్ బియ్యం పట్టివేత

## అశోక్ లేలాండ్ వాహనం సీజ్.. పలువురిపై కేసు నమోదు

**(ఖమ్మం-విజయంన్యూస్)**



ఖమ్మం నగరంలో అక్రమంగా రవాణా అవుతున్న రేషన్ బియ్యంను ఖమ్మం అర్బన్ పోలీసులు పట్టుకున్నారు. 196 క్వింటాల బియ్యంను అశోక్ లేలాండ్ వాహనంపై తీసుకెళు ్లండగా పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకుని సీజ్ చేశారు. సుమారు మూడు లక్షల రూపాయల విలువ చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నట్లు ఖమ్మం అర్బన్ సిఐ రామకృష్ణ తెలిపారు. ఖమ్మం రూరల్ ఏసీపీ భస్వారెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ గోపాలపురం వద్ద సివిల్ సప్లై డీటి నజీర్ ఆహ్మద్, ఖానాపూర్ హవేలీ సిబ్బంది కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా ఖమ్మం నుంచి వైరా వెళుతున్న %టూ05 ఖజు% 8548 నంబర్ గల అశోక్ లేలాండ్ వాహనాన్ని తనిఖీ చేయగా 196 క్వింటాల గల %ూణు% రైస్ అక్రమంగా తరలిస్తునట్లు గుర్తించామని తెలిపారు.వాహన డ్రైవర్ మరియు ఓనర్ అయిన నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలంబొల్లెపల్లి గ్రామానికి చెందిన గదగోని సైదులు విచారించగా నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ కార్డుదారులను తక్కువ ధరకు కొనుగోలు చేసి రాజమండ్రిలో కోళ్ల ఫారం వ్యాపారికి అధిక ధరలకు విక్రయించేందుకు అక్రమంగా తరలిస్తునట్లు నేరాన్ని ఒప్పు కున్నందున పంచనామా నమోదు చేసి అట్టి వాహనాన్ని మరియు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ బియ్యం విలువ రూ.3,13,600 /-.వుంటుందని తెలిపారు.

# శ్రీవాణి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..

## 13-12-2022 నాడు చిక్కుడు కుంట గ్రామంలో పర్యటించిన పోలెబోయిన శ్రీవాణి ..

## పినపాక నియోజక వర్గం కాంగ్రెస్ అడ్డా అంటున్న పినపాక ప్రజానికం.



**మణుగూరు డిసెంబర్ 13( విజయం న్యూస్)**

చిక్కుడు కుంట గ్రామంలో శ్రీవాణి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరి కలు, అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికీ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్లకా ర్డులను ఇస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వచ్చాక చేసేఅటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ ప్రతి ఊరు వాడ పర్యటిస్తున్న మన పినపాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సమత్ భట్టుపల్లి సర్పంచ్ పోలెబోయిన శ్రీవాణి.పినపాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు.గంగిరెడ్డి వెంకటరెడ్డి,కొండేరు రామారావు,గట్ల శ్రీనివాస్ రెడ్డి, బొగ్గం నాగేశ్వరావు, గంజాయి మారయ్య, గంగిరెడ్డి సంజీవ రెడ్డి,నాగేశ్వరావు, బత్తులలి లివెంకటేశ్వర రెడ్డి, డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సెరం సర్వేశ్వరావు, పొనగంటి శివ మాజీ ఎం పిటిసి, పొనగంటి శ్రీను పాల్గొన్నారు.

## పోలీస్ వెంకన్నను పరామర్శించిన ప్రతాని రామకృష్ణ గౌడ్...



**(ఖమ్మం-విజయంన్యూస్):**

ఇటీవల ప్రమాదంలో కాలు విరిగి చికిత్స పొందుతున్న గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరగాని వెంకటేశ్వర్లును ఖమ్మంలోని ఆయన ఇంట్లో తెలుగు ఫీలిమ్ కామర్స్ అఫ్ చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ పరామర్శించారు . వారితో పాటు బి.ఆర్.యస్ రాష్ట్ర నాయకులు బోయినపల్లి కృష్ణ మూర్తి గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగిరి యాదగిరి గౌడ్ ,టిఫసీసీ సెక్రటరీ మోహన్ గౌడ్ , డాక్టర్ గోపగాని సురేందర్ గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి లక్ష్మణ్ గౌడ, చింతకాని జడ్పీటీసీ తిరుపతి కిషోర్ గౌడ్, అల్లం పాటి వెంకటేశ్వర్ రెడ్డి, మందడపు వెంకట్రామిరెడ్డి , వాక శ్రీనివాస్ రెడ్డి, లెనిన్ తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మికతకు నిలయం-గార్లఒడ్డు దేవాలయం

## – విశేష పూజలందుకుంటున్న నరసింహస్వామి – దాతలు, భక్తుల సహకారంతో దినదినాభివృద్ధి



**ఏన్కూరు, డిసెంబర్ 13(విజయం న్యూస్):**

ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం గార్లఒడ్డు శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఆధ్యాత్మికతకు నిలయంగా, భక్తులకు కొంగుబంగారంగా విలుసిల్లుతున్నది. ఖమ్మం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో గార్లఒడ్డు దేవాలయం ఒకటి. ఇది ఖమ్మం నుంచి భద్రాచలం వైపు వెళ్లే ప్రధాన రోడ్డులో ఏన్కూరు సమీపంలో ఉన్నది. సుమారు 80 ఏళ్ల క్రితం గార్లఒడ్డు కొండపై నుంచి స్వామివారు కిందకు వచ్చి స్వయంభుగా వెలిశారు. దట్టంగా కమ్ముకున్న మేఘాలు, పక్షుల అరుపుల మధ్య పెద్ద శబ్దంతో స్వామి వారు వెలసినట్లు ప్రచారంలో ఉన్నది. అప్పటినుంచి ఎన్నో మహిమలు చూపిస్తూ మహిమాన్వితుడిగా ప్రసిద్ధి చెందాడు. ఆధ్యాత్మిక దివ్యక్షేత్రంగా విలసిల్లుతూ, ఈ దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ వస్తున్నది. దాతలు, భక్తుల సహకారంతో నేడు దేవాలయం సర్వాంగ సుందరంగా, భక్తులకు కొంగుబంగారంగా, భక్తి భావానికి నిలయంగా కోరిన కోరికలు తీర్చే దైవంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి వెలసిల్లుతున్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సౌకర్యం, షెడ్లు ఏర్పాటు తదితర సౌకర్యాలను కల్పించారు. కళ్యాణ కట్ట, పాల పొంగళ్ళ షెడ్డు ఏర్పాటు, ఆర్చి నిర్మాణం, గరుత్మంతుడు విగ్రహం ఏర్పాటు, పెద్దమ్మ తల్లికి గుడి నిర్మాణం, భక్తుల సహకారంతో ద్వారపాలకులు, దర్శనామూర్తులు, గోదాదేవి అమ్మవారి విగ్రహం, పెద్దమ్మ తల్లి విగ్రహాలను తిరుపతి నుంచి తీసుకొనివచ్చి పునః ప్రతిష్ఠించారు. ప్రతి ఏటా గార్లఒడ్డు దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు, గోదాదేవి అమ్మవారి కళ్యాణం, స్వామివారి కళ్యాణం, కార్తీకమాసంలో లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, చండీయాగం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి నెల పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. దేవాలయ శిఖరాన సుదర్శన చక్రాన్ని ఏర్పాటు చేశారు.



ఈ దేవాలయానికి దాతలు వెండి వస్తువులతో పాటు ఇతర వస్తువులను బహుకరించారు. దేవాలయానికి బీటుకూరి వేణుగోపాలాచార్యులు, బీటుకూరి నాగరాజాచార్యులు, కిరణ్ కుమార్ చార్యులు అర్చకులుగా వ్యవహరిస్తున్నారు. ఇంకా స్వామివారి ఊరేగింపు కోసం రథం, ఉయ్యాల సేవలకు ఉయ్యాల, స్వామివారి పవలింపుకు అద్దాల మేడ, హనుమంతుడి వాహనం, కొండ క్రింద నుంచి పైకి భక్తుల సౌకర్యార్థం మెట్ల ఏర్పాటు తదితర సౌకర్యాలను కల్పించాలని అర్చకులు కోరుతున్నారు. దేవాలయ పరిసరాలు హరితవనంలా మారి పచ్చదనంతో కలకలాడుతున్నాయి.

# పేద ఇంటి కుటుంబాల్లో వెలుగులు నింపాలనే కళ్యాణలక్ష్మీ పథకం..



## – పెళ్ళైన ఆడపిల్ల కుటుంబం ఆర్దికంగా చితికిపోకుండ కేసీఅర్ గారు ప్రవేశపెట్టిన పథకం.

## – 50 కళ్యాణ లక్ష్మీ, 48 సీఎంఆర్ఎఫ్ చెక్కులకు గానూ రూ.68.84 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ.





**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.మంగళవారం ఖమ్మం వీడీవోస్ కాలనీలోని మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాదపాలెం-18, కార్పోరేషన్ -32 మొత్తం మజురైన 50 కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి పువ్వాడ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ గారి ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు.ఆసరా పింఛన్ రైతుల కొరకు రైతుబంధు, రైతు భీమా 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. గతంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే పెద్ద వ్యాపారస్తుల తో అప్పు చేసి పెళ్లి చేయాల్సిన పరిస్థితి ఉండేది నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గౌరవ కేసీఆర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఎస్సీ ఎస్టీ ,బిసి, మైనార్టీ ఆడపిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు కు అన్న గా అండగా ఉంటానని ఇచ్చిన హామి మెరకు కల్యాణలక్ష్మి రూపం ప్రతి ఇంటికి అండగా నిలిచారని అన్నారు. మొదటి 50,000 నుంచి, నేడు లక్ష నూట పదహారు రూపాయలు అందజేసి ఇవ్వడం ఆడపడుచు అండగా పెద్దన్నగా నిలిచారు పెళ్లి సమయంలో ఒక వేళ అప్పు చేసిన అప్పులు తీర్చి ధైర్యం తల్లిదండ్రులకు ఇచ్చిలోని అండగా నిలిచిన నాయకుడు కెసిఆర్ కళ్యాణ లక్ష్మి రూపంలో వారికి ఆదుకుంటున్నామన్నారు. ఇవాళ కేసీఆర్ పేదింటి యువతులకు మేనమామలా మారారని, పేదింటి అమ్మాయిలకు పెండ్లి కోసం రూ. 1,00,116లను తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. ఇలా దేశంలో మరెక్కడా లేదని వివరించారు. దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం చేయనన్ని సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. రైతు కోసం రైతు బంధు, రైతు బీమా, రైతు సమావేశం ఏర్పాటు చేశారు రైతు వేదిక నిర్మాణం చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరు సంతోషంగా సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని సీఎం కోరిక అని తెలిపారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మహిళలు ముఖ్యమంత్రికి, స్థానిక మంత్రి పువ్వడకు కృతజ్ఞతలు తెలిపారు. నేడు 50- కల్యాణ లక్ష్మీ చెక్కులు గాను రూ.50.05లక్షలు, సీఎంఆర్ఎఫ్ 48 చెక్కులకు గాను రూ.18.79 లక్షలు మొత్తం రూ.68.84 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. నేటి వరకు ఎక్కడా లేని విధంగా కళ్యాణలక్ష్మీ -7,564 చెక్కులకు గాను రూ.70.70కోట్ల విలువైన చెక్కులను అందజేశమని పేర్కొన్నారు.

**రూ.48లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ.**

ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం కొటపాడు గ్రామంలో రూ. 48 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ది పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు.గ్రామంలో రూ.48 లక్షలతో నిర్మించిన సిసి రోడ్స్ మరియు డ్రైన్(10పనులు) లను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఎర్పాటు చేసిన గ్రామ సభలో మంత్రి పువ్వాడ మాట్లాడారు.మేయర్ పునుకొల్లు నీరజ, తహసీల్దార్ లు నర్సింహరావు, శైలజ, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, సుడా చైర్మన్ విజయ్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాలి

## తొలిమెట్టు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## మధిర సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన కలెక్టర్



**ఖమ్మం(మధిర), డిసెంబర్ 13(విజయంన్యూస్):**

విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం బోనకల్ రైతు వేదికలో మండల విద్యాధికారులు, తొలి మెట్టు నోడల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో తొలి మెట్టు కార్యక్రమంపై కలెక్టర్ మధిర నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలతో పాటు తరగతికి సంబంధించిన అభ్యాసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలు, అక్షరాలను గుర్తించడం, పదాలు చదవడం, బేసిక్ మ్యాథ్స్ పై పట్టు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక పిల్లవాడు చక్కగా చదువుకోవాలి, రాయాలి అదేవిధంగా బేసిక్ మ్యాథ్స్ తెలిసేలా ఈ కార్యక్రమ కార్యాచరణ చేయాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రాథమిక అభ్యసన వైపు తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. స్వల్పకాలిక లక్ష్యాలను ఏర్పరచుకొని గత నవంబర్ మాసం వరకు నిర్దేశించిన లక్ష్య సాధన, సాధనకు చేపట్టిన చర్యల గురించి ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితర ఇన్ పుట్ లన్ని ఉన్నట్లు ఫలితం రావాలని ఆయన అన్నారు. రెగ్యులర్ తరగతులతోనే తొలిమెట్టు కార్యక్రమ అమలు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు కార్యోన్ముఖులు అయితే సాధన ఏమాత్రం కష్టం కాదని ఆయన తెలిపారు. ఈ నెల 20 లోగా తరగతిలోని ప్రతి విద్యార్థి లక్ష్యం మేరకు ప్రగతి సాధనకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎస్. సత్యనారాయణ, మండల విద్యాధికారులు వై. ప్రభాకర్, ఎం. శ్యామ్ సన్, రామాచారి, ఎస్ఓ రామకృష్ణ, ఏఎంఓ రవికుమార్, తొలి మెట్టు నోడల్ అధికారులు, మధిర నియోజకవర్గంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

**-ఈ నెల 18న హార్ట్,డయాబెటిక్ శిబిరం..**

**-24 గంటలు వైద్య సౌకర్యం..**

**-మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్**



**ఖమ్మం(ఇల్లందు), డిసెంబర్ 13(విజయంన్యూస్)**

ఇల్లందు పట్టణ,పరిసర ప్రాంత ప్రజలకు 24 గంటలు వైద్య సౌకర్యం కల్పించాలని,నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని మణి జనరల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో పేద ప్రజల దృష్టిలో పెట్టుకొని ఈ నెల 18న ఆదివారం హాస్పిటల్ నందు అతి తక్కువ ఖర్చుతో ప్రముఖ వైద్య నిపుణులచే హార్ట్,డయాబెటిక్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.హార్ట్,డయాబెటిక్ శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ఇల్లందు ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ సరికొండ ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సరికొండ ప్రసాద్ మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందు నియోజకవర్గ పేద ప్రజలకు ఈ వైద్య శిబిరం అతి తక్కువ ఖర్చుతో నాణ్యతతో కూడిన వైద్యం అందుతుందని ధీమా వ్యక్తం చేశారు.డాక్టర్ కన్సల్టెన్సీ ఫీజుతో లిపిడ్ ప్రొఫైల్,ఈసీజీ,2డి ఎకో,ఇతర పరీక్షలకు రూ.3000విలువచేసే టెస్టులు కేవలం రూ.1499లకే అందించడం సంతోషకరమన్నారు.అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ..ఇల్లందు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన 24 గంటలు వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో వైద్యశాలను స్థాపించినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా ప్రతి ఆదివారం మణి జనరల్ హాస్పిటల్ నందు అతి తక్కువ ఖర్చుతో హార్ట్,డయాబెటిక్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

# మెడికల్ కళాశాల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్





**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి మండలానికి మెడికల్ కళాశాల మంజూరు కాగా, ఆ కళాశాల నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మంగళవారం పరిశీలించారు. కూసుమంచి మండల కేంద్రంలోని కూసుమంచి ఉన్నతపాఠశాల అవరణంతో పాటు పాత స్కూల్ అవరణాన్ని పరిశీలించారు. అక్కడ స్థలం సరిపోయే అవకాశం లేకపోవడంతో రెవెన్యూ అకాడమి వద్ద ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఆ మూడు స్థలాలకు సంబంధించిన పూర్తి వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 3 ఎకరాల ఖాళీ స్థలం కావాల్సి ఉండటంతో కూసుమంచి మండల కేంద్రంలో అంత ప్రభుత్వ ఖాళీ స్థలం లేదు. దీంతో మరికొన్ని స్థలాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ భావించారు. అతి త్వరలో ఇంకోన్ని స్థలాను పరిశీలించే అవకాశం ఉంది. అయితే పాత ఉన్నత పాఠశాల ప్రాంగాణం స్థల మ్యాఫ్ ను అడిగినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అన్సారీ అలీ, విద్యాశాఖాధికారులు, మెడికల్ అధికారులు తదితరులు హాజరైయ్యారు.

**కూసుమంచి ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**

కూసుమంచి ఉన్నత పాఠశాలను మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అకస్మికంగా పరిశీలించారు. మన ఊరు మన బడి పనుల పురోగతి ని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి స్పెషల్ క్లాస్ లను పరిశీలించారు. క్లాస్ లను ఎలా నడుపుతున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఎలా ఉపయోగించుకుంటున్నారని విద్యార్థులను అడిగారు. ఇద్దరు విద్యార్థులతో పాఠం చదివించారు. తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులందరికీ బెస్ట్ ఆఫ్ లక్ అన్నారు.

# రూ.3,150 కోట్లు ఇస్తేనే 'ఉపకారంకు మోక్షం ఎప్పుడు..?

**బోధన ఫీజులు, ఉపకార వేతనాల కోసం విద్యార్థుల ఎదురుచూపులు ఇంకా ఎన్నాళ్లు..?**

**పీడీఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్**

**ఖమ్మంలో పి.డి.యస్.యూ ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులతో చలో కలెక్టరేట్.**

**(ఖమ్మం-విజయంన్యూస)**






ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్య మంత్రి జీతాలు పెంచుకోవడంలో ప్రతినెల సమయానికి తీసుకోవడంలో ఉన్న చిత్తశుద్ధి విద్యార్థులకు ఉపకార వేతనాలు చెల్లించడంలో కేసీఆర్ ప్రభుత్వం చూపించాలని పి.డి. యస్. యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటేష్ లు ప్రభుత్వాన్ని విమర్శించారు.విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పి.డి.యస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చలో కలెక్టరేట్ పిలుపు లో భాగంగా పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్, పాత బస్టాండ్, బాబురావు పెట్రోల్ బంక్,పాత ఎల్ఐసి ఆఫీస్, జెడ్పి మీదుగా కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి జెడ్పి ఎదుట ధర్నా చేయడం జరిగింది. అనంతరం డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ రావుకి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థుల ఉపకారవేతనాలు, బోధన ఫీజుల బకాయిలు రూ.3,150 కోట్ల రూపాయలు, 2020-21, 2021-22 విద్యా సంవత్సరాలకు కలిపి ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తమిది ఒక్క రూపాయి విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల కోర్సు పూర్తయి రెండేళ్లు గడుస్తున్నా బోధన ఫీజులు విడు దల కాకపోవడంతో డిగ్రీ, పీజీ యజమాన్యాలు ధ్రువీకరణ పత్రాలుఇవ్వడం లేదు. ఉన్నత విద్య, ఉద్యోగాలకు వెళ్తున్నవారు అప్పులు చేసి మరీ ఫీజులు కట్టా ల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులున్నప్పటికీ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గడి చిన విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజులను ప్రభుత్వం ప్రస్తుత విద్యాసంవత్సరంలో చెల్లిస్తూ వస్తోంది. ఉపకార వేతనాలు, బోధన ఫీజుల బకాయి లపై బిల్లులు అందలేదన్న కారణంతో ట్రెజరీ అధికారులు సైతం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తోన్నారు. అందించేటువంటి దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సవతి తల్లి ప్రేమను వీడనాడాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి వీడనాడాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని లేనటువంటి పక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు , సతీష్,దీపిక ఖమ్మం డివిజన్ ఆధ్యక్ష, కార్యదరులు సతీష్,లక్ష్మణ్, ,నగర ఆధ్యక్ష, కార్యదర్శులు వినయ్, కరుణ్ డివిజన్ నాయకులు శ్రీకాంత్, గణేష్ శివ రవి రాకేష్ ,రాజేష్, వీరబాబు, శివ నవ్య,మౌనిక, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఢిల్లీకి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**-బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొననున్న మంత్రి పువ్వాడ**



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ మేరకు బుధవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుండి బయల్దేరి మంత్రి వెళ్తారు. ఢిల్లీలోని సర్దార్పటేల్ మార్గ్లో నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ బుధవారం (14వ తేదీన) ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ పాల్గొననున్నారు. అనంతరం జరిగే రాజశ్యామల యాగంతో పాటు ఇతర పూజా కార్యక్రమాల్లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొంటారు. ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్లో ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ కేంద్ర కార్యాలయాన్ని రేపు (14వ తేదీన) మధ్యాహ్నం 12:47 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారు. కేంద్ర కార్యాలయంలో మొదట కేసీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవం చేసి, కేసీఆర్ తన గదిలో కూర్చుంటారు. దేశం సుభిక్షంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ విజయవంతం కావాలని కాంక్షిస్తూ ఢిల్లీలో రాజశ్యామల యాగం ప్రారంభించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఉదయం 11 గంటలకు 12 మంది ఋత్విక్కులు గణపతి పూజతో రాజశ్యామల యాగానికి శ్రీకారం చుట్టారు. యాగ నిర్వహణ కోసం వారు సోమవారమే ఢిల్లీకి చేరుకున్నారు. మంగళవారం పుణ్యహవాచనం, యాగశాల ప్రవేశం, చండీ పారాయణం, మూలమంత్ర జపాలు నిర్వహించారు. బుధవారం నవ చండీహోమం, రాజశ్యామల హోమం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. శృంగేరిపీఠం గోపీకృష్ణశర్మ, ఫణి శశాంకశర్మ ఆధ్వర్యంలో యాగాలు జరుగుతున్నాయి.

# జాతీయ అవార్డు గ్రహీత జ్యోత్స్నకు ఎంపీ నామ అభినందన

**- అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అభినందన**



**ఖమ్మం, డిసెంబర్ 13 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామ సర్పంచ్ సాధు జ్యోత్స్న చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఢిల్లీలోని భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ వారు "నేషనల్ విరంగన సావిత్రి బాయ్ పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు 2022 " ను అందజేశారు మంగళవారం ఢిల్లీలోని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు నివాసంలో ఎంపీ ని మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా ఎంపీ నామ , అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలసి సాధు జ్యోత్స్న ను శాలువా కప్పి సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, వైరా మండల పార్టీ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, గుళ్లపూడి హరికృష్ణ, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, తాళ్లూరి హరీష్ బాబు, రేగళ్ల కృష్ణప్రసాద్, దుద్దుకూరి రాజా, గొడ్డేటీ మాధవరావు పాల్గొన్నారు.

# ఖమ్మనికి చేరుకున్న బీసీ విద్యార్థి , యువజనుల పోరుయాత





(ఖమ్మం-విజయంన్యూస్)



ఐ.యం.ఏ హాల్ లో చదువు కోసం, సామాజిక న్యాయ సాధన కోసం పాలమూరు నుండి మొదలుపెట్టిన బీసీ విద్యార్థి మరియు యువజనుల పోరుయాత ఖమ్మనికి చేరుకున్నది . జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనన్న పాల్గొని వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు . ఖమ్మం జిల్లా ఉద్యమాల ఖిల్లాని బావి భారత పౌరులు అందరూ అంబేద్కర్ , జ్యోతిరావు పూలే , సావిత్రి పూలే , కొమరం భీమ్ , గౌతమ బుద్ధుడు మహానుభావులు చరిత్రలో మనకంటూ ఒక పేజీ ఉండాలంటే మనము జాతి కోసం, పుట్టిన గడ్డ కోసం, అదేవిధంగా సమాజ కోసం చరిత్రలో లిక్కించుకోవాలన్నారు. మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు . ఖమ్మం జిల్లా నుంచి న్యాయ పోరాటం కోసం శంఖం ఉదాలని పిలుపునిచ్చారు . పైసా పైసా కూడా పెట్టి రెక్కల ముక్కలు చేసుకుని తల్లిదండ్రులు తమ చమటలు చిందించి ఎంతో కష్టపడి చదివితే ఈ తెలంగాణ ప్రభుత్వం హాస్టల్ ఫీజు, కాలేజీ ఫీజు, బిల్డింగు రెంట్ లను పెంచి మనకు విద్యను దూరం చేస్తున్నారని అన్నారు. ఉద్యోగులు, స్కాలర్షిప్లు ఇవ్వాలంటూ అడుక్కోడానికి బీసీలు బిచ్చగాళ్ళ అని ప్రశ్నించారు. గత మూడున్నర సంవత్సరం నుంచి ఇవ్వట్లేదని బంగారు తెలంగాణ అంటూ పేదల రక్తాన్ని పిండుతూ జలగల పిలిచి పిప్పి చేస్తు మనకు విద్యను దూరం చేస్తున్నారని అన్నారు. మన వాట మనకు ఇవ్వటానికి నాన్న తిప్పలు పేడుతున్నారని, మర్యాద కంగా ఇవ్వకపోతే ఈ ప్రభుత్వం మెడల్ వంచైనా సరే తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తెలంగాణలో సామాజిక న్యాయం దొక్కబడిందని, బీసి ల కు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకుంటే మన పిల్లల భవిష్యత్తు మారుతుందని అనుకుంటే విద్యను వ్యాపారం చేయడానికి ప్రవేట్ యూనివర్సిటీలను తీసుకొచ్చి ప్రభుత్వ సొమ్ము అంతా దారి మళ్ళిస్తున్నారని ఆరోపించారు . ప్రవేట్ యూనివర్సిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ రద్దు చేయకపోతే 2023లో ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని రద్దు చేయడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలంతా ఏకమై నిన్ను గద్దం దింపుతున్నారు. బత్తిని మధు గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అధ్యక్షతన డిసి విద్యార్థి యువజన పోరు యాత్ర ఖమ్మం జిల్లాకి రావడం జరిగింది ఈ సభకి విచ్చేసినటువంటి ముఖ్యఅతిథి జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ,రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, జాతీయ కమిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు విక్రమ్ గౌడ్, యువజన సంఘం రాష్ట అధ్యక్షుడు కనకాల శ్యామ్ , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వర చారి బీసీ టి యు రాష్ట్ర అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ ,నాగరాజు యాదవ్, రాసాల సతీష్ యాదవ్, నర్ర శ్రీధర్ ,దుంపటి సందీప్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కుదారులం మేమే.. న్యాయం చేయండి

- స్థలం ఒకచోట నిర్మాణాలు మరోచోట
- భూ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోండి
- విలేకరుల సమావేశంలో బాధితులు ఉప్పెర్ల కొండలరావు, జిల్లెపల్లి సైదులు




**ఖమ్మం, డిసెంబర్ 13(విజయంన్యూస్) :** ఖమ్మం నగర పరిధిలోని సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో సర్వేనెంబర్ 235 లో 804 గజాలు గల తమ సొంత స్థలములో కొందరు వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని బాధితులు ఉప్పెర్ల కొండల్ రావు, జిల్లేపల్లి సైదులు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... నగరంలోని సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో గల సర్వేనెంబర్ 235 లో 804 గజాల స్థలమును ఉప్పెర్ల కొండల్ రావు, జిల్లేపల్లి సైదులు, ఎం కిషోర్ కుమార్ అనే ముగ్గురం కొనుగోలు చేసి ఖమ్మం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని హక్కుదారులుగా ఉన్నామన్నారు. ఈ స్థలంపై ఎటువంటి సంబంధంలేని డాక్టర్ మోపర్తి సురేష్ బాబు, డాక్టర్ పూర్ణిమ, పుట్టగుంట శ్రీనివాస్ బాబు అనే వ్యక్తులు కొందరు గుండాలు, రౌడీలు, ప్రైవేటు వ్యక్తులను మోహరించి తమ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూమి సర్వే నెంబర్ 235. మా స్థలం పైకి వచ్చే వారి సర్వే నెంబర్ 237 అని తెలిపారు. మా సర్వే నెంబర్ కు వాళ్ల సర్వే నెంబర్ కు ఎటువంటి సంబంధం లేదని తెలిసినప్పటికీ నిర్మాణం చేపట్టేటప్పుడు సర్వే చేయించకుండా, వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిస్తూ.. పలుకుబడి ఉందని, ఏమి చేయలేమని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అంతటితో ఆగకుండా రాత్రికి రాత్రే అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వెల్లబుచ్చారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ.. వ్యవస్థలను కూడా మేనేజ్ చేస్తూ తమకు చెందిన రిజిస్ట్రేషన్ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. దీనిపై జరిగిన పరిణామాలపై ఈ నెల 7న ఖమ్మం 1వ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. నగరపాలక, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ అధికారులతో పాటు కొందరి పోలీస్ సిబ్బందిని పక్కదారి పట్టించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా ఆక్రమణ దారులకు సహకరించే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. తమది కానీ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. సర్వే నెంబర్ 237 లో పర్మిషన్ తీసుకొని పక్కనే ఉన్న మా స్థలం సర్వే నెంబర్ 235 లో నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు నిలిపివేసి, 'రీ' సర్వే నిర్వహించి తమకు న్యాయం చేయాలని బాధితులు విలేకరుల సమావేశంలో వేడుకున్నారు.

## రైల్వే క్రాసింగ్ కు రూ.67 కోట్లు డిపాజిట్

-ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్
- కెనాల్ పై రైల్వే బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు
- రైల్వే రీజినల్ మేనేజర్ తో ఇరిగేషన్ అధికారుల చర్చలు



**ఖమ్మం,డిసెంబర్ 13(విజయంన్యూస్)**

ఇరిగేషన్ కెనాలపై రైల్వే బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 67 కోట్లు డిపాజిట్ చేసినట్లు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ బి.శంకర్ నాయక్ తెలిపారు. సికింద్రాబాద్ సౌత్ జోన్ రైల్వే రీజినల్ మేనేజర్ అభయ కుమార్ గుప్తా ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా రైల్వే కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. డోర్నకల్ నుంచి మణుగూరు వెళ్లే మార్గంలో పోచారం గ్రామం సమీపంలో , అదేవిధంగా దాట్ల మండలం బుద్ధారం సమీపంలో రెండు రైల్వే బ్రిడ్జిల్లా నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ బ్రిడ్జిలనిర్మాణానికి అవసరమైన నిధులను ఇప్పటికే డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు. 34 - 561 కిలోమీటర్ 37- 559 కిలోమీటర్ మైలురాయి వద్ద కెనాల్ పై ఫ్లై ఓవర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. రైల్వే రీజినల్ మేనేజర్ ఏకే గుప్తా స్పందిస్తూ వచ్చే సంవత్సరంలోగా పనులు పూర్తి చేస్తామని, ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. సంబంధిత ఏజెన్సీలకు పనులు దక్కిన వెంటనే నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 14వ ప్యాకేజీ కింద ఈ పనులు జరగనున్నాయి. రైల్వే రీజినల్ మేనేజర్ ను కలిసిన వారిలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్, ఎస్ ఇ నర్సింగరావు, ఈ ఈ శ్రీనివాసచార్యులు, డీ ఈ లు కిషోర్, వెంకన్న తదితరులు ఉన్నారు.